క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రాజంపేట రూరల్ : వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకేపాటి ఎస్టేట్‌లో గురువారం రూ.6 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జెడ్పీ చైర్మన్ ఆకేపాటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సీఎం సహాయనిధి ఎంతో ఊరటనిస్తుందని తెలియజేశారు. ఈ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షులు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

పూరిళ్లు దగ్ధం



ప్రమాదంపై ఆరా తీస్తున్న మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

సంబేపల్లె: పూరిళ్లు దగ్ధమైన సంఘటన సంబేపల్లె మండలంలో చోటుచేసుకుంది. రెవెన్యూ అధికారుల వివరాల మేరకు.. మండలంలోని దేవపట్ల పంచాయతీ కట్టుగుత్తపల్లెకు చెందిన మల్లారపు నారాయణమ్మ పూరిళ్లలో జీవనం సాగిస్తుందని, గురువారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిళ్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.30వేలు నగదు, కమ్మలు, మాటీలతోపాటు ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయింది. సంఘటనా స్థలాన్ని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి చేరుకొని సంఘటనపై ఆరా తీశారు. రెవెన్యూ అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా సీమంతం వేడుక



మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి

పుల్లంపేట : పుల్లంపేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 500 మంది గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు చీర, పండ్లు, పసుపు, కుంకుమలను అందజేశారు. ఈ సందర్భంగా ముద్దా బాబుల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తల్లీ బిడ్డఎక్స్‌ప్రెస్, 104, 108 వంటి సౌకర్యాలు కల్పించారని, వీటన్నింటినీ గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్త్రీలేనిదే సృష్టి లేదన్నారు. డాక్టర్ ముద్దా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా అంగన్ వాడీ కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ సానేశేఖర్ పలు సూచనలు చేశారు. మండల కన్వీనర్ ముస్తాక్, మాజీ మండలాధ్యక్షురాలు ముద్దా పెద్ద విజయమ్మ, వైస్ ఎంపిపి జయశంకర్, రామనాథం, కుమార్ రెడ్డి, కొల్లం మాలవికా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, ఎంపీడీఓ రఘురాం, తహశీల్దార్ నరసింహకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



మాట్లాడుతున్న డైరెక్టర్ వీరప్రతాప్ రెడ్డి

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీ పాఠశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం హర్షణీయమని ఏపీఎండీసీ డైరెక్టర్ వీరప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఏపీఎండీసీ పాఠశాల, కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఏపీఎండీసీ పాఠశాలలో కార్పొరేట్ విద్యతోపాటు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించడం హర్షణీయమన్నారు. అనంతరం ఏపీఎండీసీ కార్యాలయంలో అధికారులతో, స్థానిక ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించారు. ఏఐటీయూసీ నాయకులు పి.మురళి, కార్మికులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్‌కు ప్రముఖుల హాజరు

ఓబులవారిపల్లె : మండలంలోని బాలిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మురుముట్ల గురుప్రసాద్ కుమార్తె, కదిరి డీఎస్పీ శ్రీలత వివాహ రిసెప్షన్‌కు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు హాజరయ్యారు. కదిరి డీఎస్పీగా పనిచేస్తున్న శ్రీలతకు, చిట్వేలి ఫారెస్టు రేంజర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పీ ధీరజ్‌ల వివాహ రిసెప్షన్ రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహాకమిటీ అధ్యక్షులు పంజం సుకుమార్ రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఓజీ శ్రీనివాసులు రెడ్డి, జి సుధాకర్ రాజు, లింగం లక్ష్మీకర్, చెవ్వ శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసున్న సీఎం వైఎస్ జగన్

- రాష్ట్రంలో సంక్షేమ పాలన
- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : సుదీర్ఘ ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మంగంపేట సచివాలయంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ జగనే ఎందుకు కావాలి అనే విషయాన్ని తెలియజేయడమే లక్ష్యమన్నారు. ఎన్నికల సమీపంలో చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం కక్షపూరితం కాదని, ఆయన చేసిన కోట్లాది రూపాయల అవినీతి సాక్ష్యాధారాలతో చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మంగంపేట కాలుష్య గ్రామాలు దాదాపు 1080 కుటుంబాలకు పునరావాసం కల్పించామన్నారు. మంగంపేట పునరావాసకాలనీ ప్రదేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభను కూడా ఏర్పాటు చేసే అవకాశాలున్నాయన్నారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి, చిత్తూరు జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అమరేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు గల్లా శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మినుగు సుధాకర్, జరుగునారాయణ రెడ్డి, ఎస్‌పీ జయపాల్ రెడ్డి, పోలి పాపిరెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్ రాజు, ఉపసర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఓజీ శ్రీనివాసులు రెడ్డి, కొలూరు నారాయణరెడ్డి, తల్లెం రమణారెడ్డి, వైస్ ఎంపిపి గూడూరు గౌరీశంకర్ రాజు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన ప్రభుత్వవిప్..

ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని సచివాలయాన్ని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం సమీపంలో నిర్మాణంలో ఉన్న నూతన సచివాలయ భవనాన్ని, మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. సర్పంచ్ ఎస్‌పీ జయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఓజీ శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్ రాజు, స్థానిక వైఎస్సార్ సిపి నాయకులు సురేంద్రరెడ్డి, ఓజీ అనీల్ కుమార్ రెడ్డి నూకనపల్లి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉర్లగట్టుపోడు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ప్రజల చెంతకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైద్య, విద్యారంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్‌సుధాకర్‌రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ గోపి, పలిగల రాజా, ఓబులరెడ్డి, రామక్రిష్ణ, దమ్ము రఘు, పలిగల సిద్దయ్య, ఎంపీడీవో జాషువా, వైద్యాదికారులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

నందలూరు (రాజంపేట) : ఖాతాదారులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని నందలూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ అరుణ్ అన్నారు. గురువారం నందలూరు మండలంలోని పాటూరు, చెన్నయగారిపల్లి, కుంపిణీపురం గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులు ప్రధానమంత్రి ముద్రయోజన, రుణాలు వంటి వాటితో ఆర్థికంగా వృద్ధి సాధించాలని సూచించారు. సీనియర్ మేనేజర్ అరుణ్, ఫీల్డ్ ఆఫీసర్ పునీత్ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్‌లు శ్రీవాణి, జాహ్నా విదర్, ఆఫీస్ అటెండర్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.

ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

పుల్లంపేట : పుల్లంపేట మండలం, ఎస్ఆర్ పాలెంకు చెందిన దుగ్గి గంగాధర్ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించిన కొండూరు రఘురామరాజు, కొండూరు భార్గవరాజు, కొండూరు శ్రీనురాజు, సాయికిషోర్ రాజు, జీవా సుబ్బరాజు, గణేష్ రాజులపై పుల్లంపేట పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైనట్లు పుల్లంపేట ఎస్ఐ రఘురాం తెలిపారు. సెప్టెంబర్ 7న ఎస్ఆర్ పాలెం వద్ద దుగ్గి గంగాధర్‌కు చెందిన పొలం వద్ద గంగాధర్‌పై, ఆయన భార్య, తల్లిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు కులంపేరుతో దూషించడంతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అర్జీదారుల సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ



చిన్నమండెం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

చిన్నమండెం : ప్రజలు అందించే అర్జీల పట్ల క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిష్కరిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం కొత్తపల్లిలో నెలకొన్న భూ సమస్యపై తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కొత్తపల్లిలోని సర్వే నెంబర్ 1209లో 20 ఏళ్లుగా భూ తగాదాల సమస్యలతో ఫిర్యాదుదారులు అప్పీలు వెళ్లడంతో జేసీ తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో విచారించి రికార్డులను పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములునాయక్, రీ సర్వే డీటీ హజర్‌అలీఖాన్, మండల సర్వేయర్ ప్రభాకర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

నందలూరు (రాజంపేట) : రాజంపేట పార్లమెంటు పరిధిలోని సమస్యల పరిష్కారమే నా ధ్యేయంగా పనిచేస్తానని భారతీయ జనతాపార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ పేర్కొన్నారు. జయంతి ఎక్స్‌ప్రెస్ రాజంపేటలో నిలుపుదల అనుమతులు వచ్చిన నేపథ్యంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో నందలూరులో జరిగిన అభినందన సభలో ఏబీఏపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏనుగుల బాలాంజనేయులు మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా రాజంపేట, నందలూరు ప్రాంతాలలోని అయ్యప్ప స్వామి భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని సాయిలోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

అనంతరం సాయిలోకేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, భవిష్యత్తులో మరికొన్ని రైళ్లను రాజంపేట, నందలూరు రైల్వేస్టేషన్లలో నిలిచేలా ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్ర బీజేపీ మైనార్టీ నాయకులు షబ్బీర్ అహ్మద్, ఏబీఏపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాల్గొన్నారు.

ప్రజారక్షణభేరిని విజయవంతం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీయం,సీఐటీయూ నేతలు

రాయచోటి అర్బన్ : విజయవాడలో నవంబరు 15న నిర్వహింప తలపెట్టిన ప్రజారక్షణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ప్రజారక్షణభేరి కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలుగురాష్ట్రాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నప్పటికీ అధికార,ప్రతిపక్షపార్టీల నేతలు మిన్నకుంటుండడం దారుణమన్నారు. బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడిందని, రాష్ట్రభవిష్యత్తును కాపాడుకోవాలంటే ప్రజలు పెద్దఎత్తున ఉద్యమబాట పట్టాలంటూ పిలుపునిచ్చారు. నవంబ రు 15న నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరికి పార్టీనేతలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, సీపీఎం నేతుల రెడ్డెయ్య, మాధవయ్య, కెవిపియస్ నేత డి.సి.వెంకటయ్య, రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నందలూరు (రాజంపేట): ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి పాటూరు, ఎస్టీకాలనీలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులకు దిశా యాప్, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్, ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

నూతన భవనానికి భూమి పూజ

రామాపురం : మండలంలోని బండపల్లె పంచాయతీ పరిధిలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నూతనంగా హాస్టల్ భవనంకు గురువారం బిట్స్ ఇంజనీరింగ్ చైర్మన్ భాస్కర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రారంభమైందని, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నూతన వసతి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాలలో సీఎస్‌సీ, ఈఈఈ, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ ఇంటలిజెన్స్ కోర్సులను ఏర్పాటు చేశామన్నారు. సుధాకర్, వాసుదేవుడు, రామకృష్ణ, పాల్గొన్నారు.

28న జీఎస్టీపై అవగాహన సదస్సు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప డివిజన్‌లో ఈ నెల 28న సాయంత్రం మూడు గంటలకు అప్సర్ సర్కిల్‌లోని శ్రీనివాస రెసిడెన్సీలో వాణిజ్యపన్నుల శాఖ ట్రేడ్ అడ్వయిజరీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని వాణిజ్య పన్నులశాఖ సంయుక్త కమిషనర్ కె.కల్పన ఓ ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ యువతకు శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : నిరుద్యోగ గ్రామీణ యువతకు డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సులో నాలుగు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని అడ్మిషన్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. 19-28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి టెన్త్ ఉత్తీర్ణులై డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పాస్/ఫెయిలైన నిరుద్యోగులు శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. ఈ నెల 30వ తేదీన కడప రామకృష్ణ హైస్కూల్‌లో శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. వివరాలకు 90004 87423 లో సంప్రదించాలన్నారు.

ఈ క్రాప్ జాబితా సామాజిక తనిఖీ



చిన్నమండెం: కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీలత

చిన్నమండెం : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీల వరకు ఈ క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించనున్నారు. ఇందులో భాగంగా రాయచోటి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలత కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీ,గ్రామసభల్లో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులు ఈ ముసాయిదా జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి గీత, వీఏఏ శివాంజనేయులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఈ క్రాప్ ముసాయిదా జాబితా తనిఖీ

రామాపురం : మండలంలోని 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 6,388 ఎకరాలకు ఈ క్రాప్ పూర్తి చేసి ఈ నెల 28, 29న ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. గురువారం వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో జాబితాను రైతులు పరిశీలించుకోవాలని, రైతు భరోసా కేంద్రాలలోని సిబ్బంది ముసాయిదా జాబితాలో గల రైతులు ఈ క్రాప్ నమోదు వివరాలను సమగ్రంగా చదివి వినిపిస్తామన్నారు. రైతు సోదరులు రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించబడిన ముసాయిదా జాబితా పరిశీలించి అభ్యంతరాలుంటే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ జాబితా

పెనగలూరు: మండలంలో ఖరీఫ్ సీజన్ 2023 పంటల సాగుకు సంబంధించి ఈ-క్రాప్ జాబితా రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ అధికారి పవన్ కుమార్ తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఈనెల 29వ తేది వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను ఉంచుతామన్నారు. గ్రామ సభలుపెట్టి ముసాయిదా జాబితాలో ఉన్న రైతుల క్రాప్ నమోదుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తామన్నారు. రైతులు జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలలని సవరణకు ఇదే చివరి అవకాశమని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బెటాలియన్‌లో వ్యాసరచన పోటీలు



బెటాలియన్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించిన దృశ్యం

సిద్దవటం : పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో గురువారం విద్యార్థులకు, పోలీసు ఆఫీసర్‌లకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంటు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బెటాలియన్ లోని లెక్చరర్ హాల్‌లో పోలీసు ఆఫీసర్ సిబ్బందికి, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ మోసాలను నిరోదించడంలో సాంకేతికత గురించి, బెటాలియన్‌లో ఉన్న జెడ్పీ హైస్కూల్ విద్యార్థుకు, పోలీసు సిబ్బంది పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి మహిళలు, పిల్లల రక్షణ సామాజిక ప్రాత అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అసిస్టెంటు కమాండెంటు కె.వెంకట్‌రెడ్డి, విజయప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం లక్ష్యం



సిద్దవటం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మందులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

సిద్దవటం : రాష్ట్రంలోని పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. సిద్దవటం మండలం లోని బొగ్గిడివారిపల్లె గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వైద్య శిబిరాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండానే ఇంటివద్దనే వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆరోగ్య సురక్ష అన్నారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను పొందేందుకు గతంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. పేదల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి భారత దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి జరగలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కింద గ్రామాల్లో ని పాఠశాలలు అభివృద్ధి జరగలేదా, గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చి కొత్త భవనాలను నిర్మించలేదా అని ప్రశ్నించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు మాధవరం-2 గ్రామ సచివాలయం పరిదిలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లెసుబ్బరామిరెడ్డి, వైస్ ఎంపిపి నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ జి.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పులి చంద్రకళ, ఉప సర్పంచ్ జి.ఎల్లారెడ్డి, మాధవరం-1 సర్పంచ్ జానకిరామయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఏకుల రాజేశ్వరి రెడ్డి, జవహర్‌బాష, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, పార్టీ నాయకులు అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

పెనగలూరు: పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ వరం లాంటిదని పెనగలూరు వైస్ ప్రెసిడెంటు దేవూరు చిన్న వెంగల్ రెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, తహశీల్దార్ శ్రీధర్ రావు, జడ్పీటీసీ సుబ్బరాయుడులు పేర్కొన్నారు. గురువారం పెనగలూరు-2 సచివాలయంలో ఉపసర్పంచ్ చిన్న వెంగల్ రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనగలూరు పంచాయతీలో 518 మంది ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. అనంతరం పలువురు రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తౌషీఫ్, ఏఓ పద్మభూషన్ రెడ్డి, సెక్రటరీ సుబ్బరాయుడు, సిహెచ్‌ఓ రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసం జగనన్న సురక్ష

రాజంపేట రూరల్ : రాష్ట్రంలోని ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యమును అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు కొనియాడారు. మండల పరిదిలోని పోలీ గ్రామ సచివాలయంలో గురువారం వేడుకగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే మేడా, జడ్పీ చైర్మన్ ఆకేపాటిలు ముందుగా కార్యక్రమంను ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకేపాటి మురళీరెడ్డి, పోలి మురళీరెడ్డి, వెలగచెర్ల గంగిరెడ్డి, రంగాల కమాలకర్, రంగాల గురుమూర్తి, జెనుగు వెంకట కృష్ణారావు, వడ్డే రమణ పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే సీఎం ధ్యేయం

రామాపురం : ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ హైదర్‌వలిలు అన్నారు. మండలంలోని రాచపల్లె పంచాయితీలో గురువారం మండల వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు విజయ్‌కుమార్, వినోద్‌కుమార్, చలమారెడ్డి, రాజేంద్ర, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

రాయచోటి అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బండ్లపెంట సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈనెల 28 వరకు జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందన్నారు. శిబిరంలో వైఎస్ఆర్‌సిపి నేతలు అన్నయ్య, ఖదర్‌వలీ, వెంకటేష్, ఐసిడియస్ సూపర్‌వైజర్ సుగుణ, వైద్యాధికారులు జియావుల్లా, నిస్సార్ అహమ్మద్, శ్వేత, దిలీప్‌తో పాటు ఏఎన్‌యంలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



రాయచోటి అర్బన్ : వైద్యసేవలను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, ఆర్ఐలు



రామాపురం : కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారులు, మండల నాయకులు



పెనగలూరు: రోగులకు మందులను అందజేస్తున్న వైస్ ప్రెసిడెంటు దేవూరు చిన్న వెంగల్ రెడ్డి